
చెన్నూర్‌లో బిల్డింగ్ పై నుంచి మంత్రి కేటీఆర్ రోడ్ షోను తిలకిస్తున్న ప్రజలు


చెన్నూర్ రోడ్‌షోలో దేఖ్‌లేంగే పాటకు జెండా ఊపుతూ నృత్యం చేస్తున్న మంత్రి కేటీఆర్, విప్ బాల్క సుమన్



చెన్నూర్ : ఓట్ ఫర్ కార్.. ప్లకార్డును ప్రదర్శిస్తున్న యువతి


చెన్నూర్ : మంత్రి కేటీఆర్ రోడ్ షోకు నినాదాలు చేస్తూ వస్తున్న మహిళలు


చెన్నూర్ : మంత్రి కేటీఆర్ రోడ్‌షోలో ఈల వేస్తున్న కార్యకర్త

# జనమా.. గులాబీ వనమా..

■ చెన్నూర్‌లో జాతరను తలపించిన మంత్రి కేటీఆర్ రోడ్ షో ■ వేలాదిగా తరలిరావడంతో కిక్కిరిసిన తెలంగాణ చౌక్

■ నినాదాలతో హోరెత్తిన ప్రాంగణం ■ పాటకు స్టెప్పులేసిన రామన్న, విప్ సుమన్, ఎంపీ వెంకటేశ్

చెన్నూర్, నవంబర్ 27 : చెన్నూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌కు మద్దతుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సోమవారం నిర్వహించిన రోడ్‌షో జాతరను తలపించింది. మొదటి సారి ఇక్కడికి రావడంతో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బ్రహ్మరథం పట్టారు. జనమా...గులాబీ వనమా.. అన్నట్లు తెలంగాణ తల్లి చౌరస్తా కిక్కిరిసి పోయింది. మధ్యాహ్నం 1.10 గంటలకు మంత్రి కేటీఆర్ హెలిక్యాప్టర్‌లో పట్టణంలోని మినీ స్టేడియానికి చేరుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్, ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకాని ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి బస్సులో ప్రధాన రహదారి గుండా రోడ్‌షో నిర్వహిస్తూ తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ మంత్రి కేటీఆర్ ప్రజలనుద్దేశించి 26 నిమిషాల పాటు ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సాధించిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ వల్ల చెన్నూర్ నియోజకవర్గంలో జరిగిన ప్రగతి గురించి చెప్పుకొచ్చారు. మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఎలా నష్టపోతామో వివరించారు. బాల్క సుమన్ తనకు అత్యంత సన్నిహితుడని, చెన్నూర్‌లో అభివృద్ధి యజ్ఞం ఇలాగే కొనసాగాలంటే మరోసారి భారీ మెజార్టీతో దీవించాలని ప్రజలను కోరారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు చప్పట్లు.. ఈలలు.. కేరింతలు కొడుతూ నినాదాలతో హోరెత్తించారు. రోడ్‌షోకు వచ్చిన వారు డ్యాన్స్ చేయడంతో వారితో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్, ఎంపీ వెంకటేశ్ నేతకాని కూడాస్టెప్పులేసి జోష్ నింపారు. మధ్యాహ్నం 1.47 గంటలకు రోడ్ షో ముగించుకొని తిరిగి బయలుదేరి వెళ్లారు. కాగా, మంత్రి కేటీఆర్ రోడ్‌షో శ్రేణుల్లో నూతనోత్సాహం నింపింది.

మంత్రి కేటీఆర్‌కు మొక్క అందించి స్వాగతం పలుకుతున్న విప్ సుమన్



బిల్డింగ్ పై నుంచి మంత్రి కేటీఆర్ ప్రసంగాన్ని వింటున్న అశేష జనవాహిని




చెన్నూర్ : మంత్రి కేటీఆర్ రోడ్ షోకు తరలివచ్చిన శ్రేణులు, ప్రజలు




దేఖ్‌లేంగే పాటకు జెండాలు ఊపుతూ నృత్యం చేస్తున్న యువకులు


చెన్నూర్‌లో బిల్డింగ్ పై నుంచి మంత్రి కేటీఆర్ ప్రసంగాన్ని వింటున్న ప్రజలు


చెన్నూర్‌లో నృత్యం చేస్తున్న తెలంగాణ కళాకారులు